# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 36 | పేజీలు: 5 | వెల: రూ.4/- | ఆదివారం 28 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఏ క్షణమైనా స్థానిక నోటిఫికేషన్!..

### మూడు దశల్లో ఎన్నికలు!

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం) రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేటకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం పంచాయతీరాజ్‌శాఖ ఇందుకు సంబంధించిన కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వేర్వేరు జీవోలు (జీవోనంబర్–9, 41, 42) మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్లను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఖరారు చేశారు. రాష్ట్రంలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉండగా, బీసీలకు 13, ఎస్సీలకు ఆరు, ఎస్టీలకు నాలుగు, జనరల్ (అన్‌రిజర్వుడ్) స్థానాలు ఎనిమిదిగా నిర్ధారించారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 రిజర్వేషన్ ప్రకారం.. 31 జడ్పీల్లో 15 స్థానాలను మహిళలకు కేటాయించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ డైరెక్టర్ శనివారం గెజిట్ కూడా విడుదల చేశారు.

# రిజర్వేషన్లు ఖరారు

## అధికార పార్టీ నాయకుల్లో కంగారు

### రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రెండు గ్రూపులుగా కాంగ్రెస్ పార్టీ

### అయోమయంలో.... ఆశావహులు

### ఒకే జెడ్పిటిసి స్థానం.

### పాత క్యాడర్ కా.. కొత్తా లీడర్ కా..?





**నమస్తే ఉదయం,నెట్ వర్క్ సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో తో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ..... ఎన్నికలకు సమయతమయ్యింది. ఆ దిశగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్ చైర్మన్లు, జెడ్ పి టి సి, ఎంపీపీల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ప్రతిపక్ష పార్టీలైన బారాస, భాజపా నాయకత్వాలు సైతం ఎలాగైనా మెజార్టీ సభ్యులను గెలిపించుకొని జిల్లా పరిషత్లను తమ ఖాతాలో వేసుకునేందుకు పోటాపోటీ ప్రయత్నాలు ప్రారంభించాయి. అయితే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో అధికార కాంగ్రెస్ పార్టీలో అయోమయ పరిస్థితి దాపురించిందని స్థానిక నాయకులు తెలుపుతున్నారు. . అందుకు కారణం ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడం. ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కాగా రేపో మాపో ఎన్నికల షెడ్యూలు రానున్నడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఉన్న ఒకే ఒక్క జడ్పిటిసి స్థానానికి టికెట్ పాత కాంగ్రెస్ నాయకులకు వస్తుందా....? లేదా బిఆర్ఎస్ పార్టీ నుంచి వలసగా వచ్చిన కొత్త లీడర్ కి వస్తుందా....? అని తెలియక అయోమయానికి గురవుతున్నామని ఆశావహులు తెలుపుతున్నారు.

**రెండు గ్రూపులుగా అధికార కాంగ్రెస్ పార్టీ.**

నగర శివారు రాజేంద్రనగర్ నియోజకవర్గం లో అధికార కాంగ్రెస్ పార్టీ లో గ్రూపు తగాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయా...? అంటే అవుననే అంటున్నారు నియోజకవర్గ ప్రజలతో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. నియోజకవర్గంలో సీనియర్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి పోటాపోటీగా అధికారిక కార్యక్రమాల్లో బల ప్రదర్శన ప్రదర్శించుకుంటున్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వర్గం ఒకటైతే.... ఇదే నియోజకవర్గంలో గతంలో అదే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయిన ప్రస్తుత ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వర్గం మరొకటి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ముందుకు పోతున్న తరుణంలో ఇరు వర్గాలకు చెందిన నాయకులు కార్యకర్తలు సైతం పోటాపోటీగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ తమ వర్గాలను మచ్చిక చేసుకుంటున్నారు. ఫలితంగా ఇటు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనుచరులు అటు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ అనుచరుల మధ్య గందరగోళ పరిస్థితి నెలకొంది. స్థానిక ఎన్నికలు సమీపిస్తుండడంతో ఇరువర్గాల నాయకులు తమ తమ ఆదిపత్యాన్ని ప్రదర్శించేందుకు పోటీ పడుతున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య రోజు రోజుకి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే విధంగా పరిస్థితి తయారయిందని సొంత పార్టీ నాయకులే వాపోతున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న ఈ సమయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వర్గం వైపు వెళ్తే టికెట్ వస్తుందా....? జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వర్గం వెంట తిరిగితే టికెట్ వస్తుందా...? ఎటు తేల్చుకోలేక ఆగమ్య గోచరంగ తమ పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

**ఒకే జెడ్పిటీసి టికెట్ పాతక్యాడర్ కా..? కొత్త లీడర్ కా..?**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో గతంలో రెండు జెడ్పిటిసి స్థానాలు ఉండేవి... అయితే నియోజకవర్గం దినదిన అభివృద్ధిలో భాగంగా గ్రామీణ ప్రాంతం పూర్తిగా పట్టణ ప్రాంతంగా మారిపోయింది. నియోజకవర్గంలోని సగభాగం గ్రేటర్ హైదరాబాదులో రాజేంద్రనగర్ సర్కిల్ ప్రాంతంలో నాలుగు డివిజన్లు గా రూపాంతరం చెందాయి. గత ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రాజేంద్రనగర్ మండల ప్రాంతం, నార్సింగ్, మణికొండ, బండ్లగూడ తో పాటు శంషాబాద్ లోని కొంత భాగం మున్సిపాలిటీలుగా రూపాంతరం చెందాయి. ఫలితంగా నియోజకవర్గంలో రాజేంద్రనగర్ మండల ప్రాంతంలో ఉన్న జడ్పిటిసి స్థానం మున్సిపల్ ప్రాంతంలో విలీనమైంది. ఇక మిగిలింది శంషాబాద్ జెడ్పిటిసి స్థానం ఒకటే. అయితే ఈ స్థానానికి పోటీ చేసేందుకు ఇరు వర్గాల నాయకులు పోటాపోటీగా తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోయిన తరుణంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతోనే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా మారిందని. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వర్గానికి జడ్పిటిసి టికెట్ లభిస్తుందని ఎమ్మెల్యే వర్గం వాపోతోంది. ఇదిలా ఉంటే గత కొన్నేలుగా పార్టీని నమ్ముకొని ఉన్న కాంగ్రెస్ పాత క్యాడర్ సైతం జడ్పిటిసి స్థానం పాత కాంగ్రెస్ నాయకులకు వస్తుందని జ్ఞానేశ్వర్ అనుచర వర్గం ఆశాభావం వ్యక్తం చేస్తుండగా.... ఈ మధ్యనే ఓ ప్రైవేట్ కార్యక్రమంలో జడ్పిటిసి అభ్యర్థి పేరు సైతం జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రకటించడంతో రెండు వర్గాల మధ్య మరింత ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం లో జరిగే ఈ ఏకైక జెడ్పిటిసి స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున పాత క్యాడర్ కి టికెట్ వస్తుందా... లేక కొత్తగా వలస వచ్చిన లీడర్లకు వస్తుందా వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించిందని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాపోతున్నారు.



# విద్యార్థులకు రూ.2 వేల స్కాలర్‌షిప్

### సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

### ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు

### మల్లేపల్లి ఏటీసీ సెంటర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)**

కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు–విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు– నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ–సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల ప్రయోజనాలను

## దృష్టిలో పెట్టుకుని జీఎస్టిని తగ్గించారు

### మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27 (నమస్తే) ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నులు తగ్గించిన సందర్భంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కూకట్ పల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా శుక్రవారం రాత్రి కూకట్ పల్లి 'వై' జంక్షన్ వద్ద ఉన్న పలు వ్యాపార సంస్థల మోటార్ వెహికల్స్ షోరూమ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వ్యాపార వర్గాలకు, వినియోగదారులకు సమానంగా లాభదాయకమవుతుందని అన్నారు. వాహనాల ధరలు తగ్గడం వల్ల సాధారణ కుటుంబాలు కూడా సులభంగా కొత్త వాహనాలను కొనుగోలు చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ఎంపీ కి డీలర్స్, కస్టమర్స్ ను పరిచయం చేశారు. అనంతరం ఈటల రాజేందర్ కూకట్ పల్లీ బీజేపీ నాయకులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, నియోజకవర్గ పరిధిలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





హిమాయత్ సాగర్, గండిపేట్ చెరువులు నిండి గేట్లు తెరువడంతో ఈసీ, మూసీ సంగమమైన బాపూఘాట్ వద్ద శనివారం అహ్లాదకరమైన వాతావరణం కనిపించింది. సుందరమైన నది ప్రవాహం బాపూఘాట్ నుంచి అత్తాపూర్ వరకు కనువిందు చేసింది. మూసీ నది ప్రవాహాన్ని తిలకించడానికి ప్రజలు పెద్ద సంఖ్యలో గుమిగూడి కనిపించారు.

- బుద్వేల్, నమస్తే ఉదయం

## ముంపు ప్రాంతాల్లో జలమండలి ఈడీ పర్యటన



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం) జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ 2, అజంపురా సెక్షన్ పరిధిలోని ముసానగర్, శంకర్ నగర్, చాదర్‌ఘాట్ ప్రాంతాలలో మునిగిన ప్రాంతాలను జలమండలి ఈడి మయాంక్ మిట్టల్ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభావిత ప్రాంతాలలో తాగునీటి కోసం వాటర్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా కూడా నీటి సరఫరా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.అదేవిధంగా వరదల అనంతరం చేపట్టాల్సిన పునరుద్ధరణ చర్యలు, ముఖ్యంగా సెవరేజ్ వ్యవస్థ డీ–సిల్టింగ్ , ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డైరెక్టర్ వినోద్ భార్గవ, సీజియం నాగేందర్, జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.

## జలమండలిలో బతుకమ్మ సంబురాలు



ఖైరతాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం) జలమండలిలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండగను ఘనంగా జరుపుకొన్నారు. శుక్రవారం ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సంబురాల్లో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. బతుకమ్మను పేర్చి దాని చుట్టూ ఆడిపాడుతూ ఉల్లాసంగా గడిపారు. హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఆధ్వర్యంలో బతుకమ్మ పేర్చడం లో బోర్డు మహిళా ఉద్యోగులకు పోటీ నిర్వహించారు. ఈ పోటీలో అందమైన బతుకమ్మను పేర్చిన పీఅండ్ఏ వింగ్ మహిళలు మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఈ పోటీలో అందమైన బతుకమ్మ తాయారు చేసి మొదటి బహుమతి గెలుచుకున్న పీఅండ్ఏ వింగ్ ఉద్యోగులను పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పీఅండ్ఏ జీఎం సరస్వతి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



జవహర్ నగర్‌లో చెత్తతో విద్యుత్ తయారీ ప్లాంట్ దృశ్యం.

## చెత్త నుండి విద్యుత్ తయారీలో హైదరాబాదుకు రెండో స్థానం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జవహర్ నగర్ ) సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం) శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డులో నిర్మించిన రెండవ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం సిద్ధంగా ఉందని జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ స్పెషల్ కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రాబోయే రెండేళ్లలో మరో మూడు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాట్లు చేయనున్నట్లు ఓ ప్రకటనలో వ్యక్తపరిచారు. విద్యుత్ ఉత్పత్తి చేసే నగరాలలో హైదరాబాదు రెండో స్థానంలో ఉందని ఉందని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో పురోగతిని సాధిస్తామని ఆయన తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ తొలి పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

## కొనియాడిన జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్...

జనగామ, సెప్టెంబర్ 27(నమస్తే ఉదయం):తెలంగాణ ఉద్యమం కొరకు మంత్రి పదవిని సైతం వదిలేసి తొలి పోరాటయోధుడిగా గుర్తింపు పొందిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలోమ్ తో కలిసి ఘనంగా నిర్వహించారు.జయంతి ఉత్సవం పురస్కరించుకొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనటమే కాకుండా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మహనీయులని కీర్తించారు. కులవృత్తులను ప్రోత్సహించారని వారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ గ్రాండ్ ఫాదర్ గా పిలవబడే కొండా లక్ష్మణ్ లక్షణాలను నేటి యువతరం పుణికి పుచ్చుకోవాలని, వారి ఆశయ సాధనలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, పో.ప. జిల్లా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఏలే జనార్ధన్, కార్యదర్శి బత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మదాసు ఎల్లయ్య, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, ఇతర కుల సంఘం నాయకులు జిల్లా అధికారులు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాల వేస్తున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పద్మశాలి సంఘం నాయకుడు

## ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించటం హర్షనీయం: బీసీ ఉద్యోగ సంఘం నేత బిక్షపతి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27(నమస్తే ఉదయం)

ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం శనివారం తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో నెంబర్ 9 విడుదల చేయడం అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే జనాభా ప్రాతిపదికన విద్య ఉద్యోగాలలో సామాజిక న్యాయం పాటిస్తూ 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 9 ఇవ్వడాన్ని సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ , వాకాటి శ్రీహరి లకు అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్షపతి ఉపాధ్యక్షులు ఎం మురళి ప్రధాన కార్యదర్శి ఎం దశరథ్ , యూనియన్ నాయకులు ఎం కృష్ణ ఎస్ కవిత సంతోష్ గౌడ్ జనార్ధన్ , డాక్టర్ నవీన్ డాక్టర్ ఉపేందర్ డాక్టర్ సతీష్ డాక్టర్ చైతన్య విద్యార్థి సంఘం నాయకులు లోకేష్ , ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో డిఆర్డిఎ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్

## కలెక్టరేట్‌లో ఘనంగా జరిగిన బతుకమ్మ సంబరాలు

### అధికారులతో కలిసి బతుకమ్మ ఆడిన జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ (డిఆర్డిఎ) ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగిన బతుకమ్మ సంబరాలు. ఈ వేడుకలో వివిధ శాఖల మహిళా అధికారులు సిబ్బంది తో కలిసి కలెక్టర్ పింకేష్ కుమార్ బతుకమ్మ ఆడారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, కూర్చి గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ. అదనపు పీడీ లు చంద్రశేఖర్, నూరుద్దీన్, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.




## బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 27(నమస్తే ఉదయం) తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీక అని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ లోని నాగలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బతుకమ్మ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు హేమంత్ పటేల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై, స్థానిక ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులు హేమంత్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, గోపాల్, మల్లేష్ చారి, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సంప్రదాయాలను నిలుపుకోవడంలో బతుకమ్మ పండుగ ప్రత్యేకంగా నిలుస్తోంది. మహిళల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు.బతుకమ్మ పండుగ వేళ మహిళలకు చీరల పంపిణీ ద్వారా ఆనందాన్ని పంచుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

## హైడ్రా వల్ల ప్రజలకు మేలు

### సానెం శ్రీనివాస్ గౌడ్



బుద్వేల్, సెప్టెంబరు 27 (నమస్తే ఉదయం) : హైడ్రా వల్ల ప్రజలకు, ప్రభుత్వ ఆస్తుల కు రక్షణ ఏర్పడుతుందని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జంట జలాశయాలు నిండి గేట్లు తెరవడంతో మూసీ పరివాహక ప్రాంతాలలో నిర్మించుకున్న నివాసాల వరకు ఏ మేర వరద ప్రవహిస్తుందో తెలుస్తుందన్నారు. హైడ్రా ముందుగా చెప్పిన ప్రకారం మూసీ పరివాహక ప్రాంతంలో ఆక్రమణలు తొలగించి ఉంటే ఎలాంటి ఇబ్బందులు ఉండకుండేవి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలౌతున్నాయన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఫ్రీ బస్సు వల్ల మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. బీసీ లకు కాంగ్రెస్ పెద్ద పీట వేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు.



## తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

హైదరాబాద్, సెప్టెంబర్ 27(నమస్తే ఉదయం)

తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.



## కొండా లక్ష్మణ్ అంకితభావమే నేటి యువతకు ఆదర్శం

### ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం. కోదండరామ్

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చిరకాల స్వప్నాన్ని సాధించడంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నాయకత్వం కీలక పాత్ర పోషించిన మార్గదర్శకులని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ అభివర్ణించారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన కొండా లక్ష్మణ్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బాపూజీ అంకితభావం నుండి ప్రేరణ పొంది సమాజ శ్రేయస్సు కోసం నిస్వార్థంగా పనిచేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు.ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి మాట్లాడుతూ... బాపూజీ అవిశ్రాంత పోరాటం , దార్శనికత అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనమైన నివాళులు అర్పించారు. బాపూజీ వ్యవసాయ అభివృద్ధి, సామాజిక న్యాయం అనే తత్వశాస్త్రంలో లోతుగా పాతుకుపోయిన రైతులను శక్తివంతం చేసే ఉద్యాన విద్య, పరిశోధన , విస్తరణ సేవలను ముందుకు తీసుకెళ్లడానికి విశ్వవిద్యాలయం నిబద్ధతతో ఉందని ఆయన పునరుద్ఘాటించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును వర్సిటీకి పెట్టడం చాలా ఆనందదాయకమని, తెలంగాణ ఉద్యాన రంగాన్ని పెంపొందించడానికి, రైతులకు సహాయం చేయడానికి ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం స్వాతంత్ర్య సమరయోధుడు, దార్శనిక నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మహోన్నత వ్యక్తి అయిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని 2025 సెప్టెంబర్ 27న ములుగులోని విశ్వవిద్యాలయ పరిపాలనా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాజీ %మీాజ%, ప్రొఫెసర్, %వీ%. కోదండరామ్ ముఖ్య అతిథిగా, మల్కాజ్‌గిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను వివరించారు. ఆయన ప్రారంభ జీవితం, సవాళ్లు మరియు సమాజానికి చేసిన విశేష సేవలను ఆయన హైలైట్ చేశారు. కార్యక్రమం లో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఏ. భగవాన్, డీన్ డాక్టర్ జె. చీనా, డాక్టర్ టి.సురేష్ కుమార్, డాక్టర్ ఎన్. శ్రీనివాసన్, డాక్టర్ ఎం.రాజశేఖర్, విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.




మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ కార్య నిర్వహణ అధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో ఆ పార్టీ లో చేరిన మాజీ కార్పొరేటర్ కోరని శ్రీలత మహాత్మ

## స్వంత గూటికి మాజీ కార్పొరేటర్ కోరని శ్రీలత మహాత్మా

బుద్వేల్, సెప్టెంబరు 27 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోరని శ్రీలత మహాత్మా శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, కొలన్ సుబాష్ రెడ్డి ల నాయకత్వంలో ఆమె బీఆర్ఎస్ కార్యనిర్వాహఖ అధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. 2016లో బీఆర్ఎస్ తరపున కార్పొరేటర్ గా గెలిచిన కోరని శ్రీలత మహాత్మా. 2020 లో సైతం బీఆర్ఎస్ నుంచి కార్పొరేటర్ గా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమె తిరిగి బీఆర్ఎస్ లో చేరారు.



# విజయ్ ప్రచార సభలో తొక్కిసలాట

## 40 మంది మృతి

**కరూర్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో తీవ్ర విషాదం**

**మరణించిన వారిలో కార్యకర్తలతో పాటు చిన్నారులు**

**బాధితులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని స్టాలిన్ ఆదేశాలు**



కరూర్, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం)

తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 40 మంది మృతి చెందినట్టు సమాచారం. మృతుల్లో 8 మంది చిన్నారులు, 16 మంది మహిళలు ఉన్నట్లు గుర్తించారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు.

### ప్రధాని మోదీ సంతాపం..

తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. "కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### సీఎం దిగ్భ్రాంతి..

ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నా" అని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున సీఎం స్టాలిన్ పరిహారం ప్రకటించారు. ఆదివారం ఆస్పత్రికి వెళ్లి బాధితులను స్టాలిన్ పరామర్శించనున్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల

**ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి తమ బాకీని వసూలు చేసుకోవాల**

**రాష్ట్రంలో ప్రతీ వర్గానికీ ప్రభుత్వం బాకీ పడిందన్న కేటీఆర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం)

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందనే వివరాలను చాటిచెప్పేందుకే బాకీ కార్డును తీసుకొచ్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి తమ బాకీని వసూలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్డును తెలంగాణలోని ఇంటింటికీ చేరుస్తామని చెప్పారు. తమపై కేసులు నమోదు చేసినా సరే వెనుకాడబోమని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలందరికీ గుర్తుచేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్,

మొదటి పేజీ తరువాయి...

పద్మారావు గౌడ్, మధుసూదనాచారి, జగదీశ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్ : హరీశ్

రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రజినీకాంత్ లా,అధికారంలోకి వచ్చాక గజినీకాంత్ లాగా మారిపోయాడని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఆయన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కాదు, కటింగ్ మాస్టర్ రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. గత ప్రభుత్వం ప్రారంభించిన




ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ లు చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నాడని, అదే సమయంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన పలు మంచి పథకాలను కట్ చేశాడని హరీశ్ రావు ఆరోపించారు.

### బాకీ కార్డులో ఏమున్నాయంటే

మహిళలకు రూ.2,500 హామీ కింద ఒక్కొక్కరికి రూ.55 వేలు, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ.4 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, వికలాంగులకు పెన్షన్ రూ.6 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, విద్యా భరోసా కార్డ్ కింద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్లు బీఆర్ఎస్ నేతలు ఈ బాకీ కార్డులో ఆరోపించారు.

## కోర్టుల జోక్యం వద్దనుకుంటే ఎన్నికలు

# వాయిదా వేసుకోండి

**తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచన**

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ జీఓ పై దాఖలైన లంచ్ మోషన్ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. ఎన్నికల ప్రక్రియలో కోర్టు జోక్యం చేసుకోకూడదంటే ఎన్నికలు వాయిదా వేయాలని, హడావుడిగా జీఓ జారీ చేసి నోటిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. గవర్నర్ వద్ద సంబంధిత బిల్లులు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీఓలు ఎలా జారీ చేశారని న్యాయమూర్తి ప్రశ్నించారు. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సమయం కోరడంతో విచారణను వచ్చే నెల 8 తేదీకి వాయిదా వేసిన హైకోర్టు, ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినా విచారణ కొనసాగుతుందని స్పష్టం చేసింది. జీఓ చెల్లుబాటు కాదనే అభిప్రాయంతో, నోటిఫికేషన్ జారీ చేస్తే కోర్టు వివాదాల్లో ఇరుక్కుంటుందని, స్టే వస్తే ఎన్నికలు ఆగిపోతాయని న్యాయనిపుణులు చెబుతున్నారు. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న బిసి కోటాను 42 శాతంకు పెంచే బిల్లులను అసెంబ్లీలో ఆమోదించారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ బిసి కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42 శాతం బిసి కోటా నిర్ణయించినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. స్థానిక ఎన్నికలకు కోర్టు పెట్టిన గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుంది. అందుకే నోటిఫికేషన్ ఇవ్వాలన్న ఉద్దేశంతో శుక్రవారం జీవో జారీ చేశరు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాల్సి ఉంది. ఆదివారం నోటిపికేషన్ జారీ చేయాలని అనుకున్నారు. కానీ కోర్టు చేసిన వ్యాఖ్యలతో ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. స్థానిక ఎన్నికలకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండో దశలో గ్రామ పంచాయతీలు జరపాలని కసరత్తు చేశారు. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఎస్ఈసీ ప్రకటించింది.





కొత్తకోట పట్టణ కేంద్రంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే సతీమణి కవిత రెడ్డి



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్, కవిత దంపతులు

## ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే దంపతులు**

కొత్తకోట, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు భీమ ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో బి పి ఆర్ గార్డెన్ లో శుక్రవారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ సంబరాలు కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, ఆయన సతీమణి కవిత తో పాటు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు ఉప్పల శారద , కార్యదర్శి సామ్రాజ్యలక్ష్మి వనపర్తి జిల్లా అధ్యక్షులు ఇటుకూరి బుచ్చయ్య కొత్తకోట పట్టణ అధ్యక్షుడు భీమ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు . బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి గారిచే బహుమతులు అందజేశారు ఇట్టి బహుమతులు విశిష్ట డైమండ్స్ , జువెలర్స్ హైదరాబాద్ వారు పలబట్ల శ్రీదేవి ఆనంద్ బాబు స్వంత ఖర్చులతో ఇచ్చారు.

## లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో కొలువుదిరిన తీరిన దుర్గ మాత



కొత్తకోట, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, శ్రీ అంబా భవాని ఆలయంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఆరవ రోజు శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంతో అలంకరించి భక్తులకు దర్శింప చేశారు.వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో నేటి పూజలను పురస్కరించుకొని శ్రీ లలిత సహస్ర హెూమం, సహస్ర గౌరీ దేవి పూజ నిర్వహించారు . సహస్ర గౌరీదేవి పూజకుగాను పసుపుతో తయారుచేసిన ఒకవేయి పసుపు గౌరమ్మతో సహస్ర నామవళి అర్చన చేసారు . ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత ప్రతిమ వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాలు కొత్తకోట పట్టణ అధ్యక్షుడు భీమ చంద్రకాంత్ ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్యులు బాలకృష్ణ , భీమరవి కుమార్ , బాదం విజయ్ కుమార్ , కొండ బాలస్వామి , ఎలిశెట్టి లక్ష్మయ్య , సీతారాములు మరియు ఇటుకూరి రవీంధర్ , గౌతమ్ , భీమ కిషోర్ లు పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు .

## దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



బుద్వేల్, సెప్టెంబరు 27 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో శనివారం సేవా పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు . మైలార్ దేవుపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగులకు సన్మానం, నిత్యావసరాల వస్తువులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ బీజేపీ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన ఉ త్సవాలలో భాగంగా ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఎల్లప్పుడూ ఆ మహనీయుడు ప్రజాసేవలో ఉండే విధంగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంతున్నామన్నారు. వికలాంగులకు గుండె ధైర్యం నింపుతూ మేమున్నామంటూ ప్రోత్సహిస్తూ వారికి గౌరవప్రదంగా సన్మానిస్తూ వారికి సొంత నిధులతో నిత్యవసర సరుకులు ఉపకార వేతన కింద అందజేయడం జరిగింది . ఇంత మంచి కార్యక్రమాన్ని వికలాంగుల కొరకే ఆలోచించి తీసుకొచ్చిన నరేంద్ర మోడీ కి మరొకసారి ధన్యవాదాలు తెలుపుతూ ఎల్లప్పుడూ అండగా తోడుగా ఉ ంటానని అధైర్య పడుద్దని ధైర్యంగా ముందుకు సాగాలని వికలాంగులకు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొనడం నా యొక్క అదృష్టంగా భావిస్తున్నానన్నారు . వికలాంగులు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్ రావుల భాస్కర్, మురళీధర్ రెడ్డి బుచ్చి రెడ్డి, మన్మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి జగన్ రామారావు శేఖర్ సంతు గౌడ్, తలారి చిన్నా, శ్రీకాంత్ రెడ్డి నర్సిరెడ్డి పృథ్వి ముదిరాజ్ ,బాల రెడ్డి కుట్టి జనార్ధన్ రెడ్డి శశిధర్ రెడ్డి డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి, సచిన్, అడికె శివ మజర్, సీహెచ్. ప్రభుదాస్, హనుమంత్ రెడ్డి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



జడ్పీటీసీ రిజర్వేషన్లు లాటరీ ద్వారా ఎంపిక చేస్తున్న జిల్లా కలెక్టర్

## జడ్పీటీసీ, ఎంపీపీల రిజర్వేషన్ల
# లాటరీ ప్రక్రియ ద్వారా ఎంపిక

### ఈ ప్రక్రియలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే తెలియజేయాలి

### జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని 12 మండలాలకు జడ్పిటిసి రిజర్వేషన్లకు లాటరీ ప్రక్రియను ఆదనపు కలక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ తో, జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సంబంధిత అధికారులతో కలిసి లాటరీ నిర్వహించారు. మండలాలు వారీగా ముందుగా తెలియజేస్తూ ఆయా మండలాల మహిళ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిన చేపట్టి జాబితా ను ప్రదర్శంపజేసారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే తెలియజేయాలన్నారు.

**జడ్పీటీసీ రిజర్వేషన్లు మండలాల వారీగా**

ఎస్సి (జనరల్) : జనగాం, చిల్పూర్
బిసి(జనరల్) : స్టేషన్ ఘనపూర్, నర్మెట్ట, జాఫర్గడ్
సాధారణం : బచ్చన్నపేట
ఎస్టీ (జనరల్) : తరిగొప్పుల
ఎస్సి(మహిళా) బీ లింగాల ఘనపూర్
బిసి(మహిళా) : రఘునాథపల్లి, పాలకుర్తి
సాధారణం(మహిళా) : కొడకండ్ల
ఎస్టీ(మహిళా) : దేవరుప్పుల.

ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ జిల్లా అధికారి చౌడేశ్వరి ఈడీఎం గౌతమ్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మరోప్రక్కజిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయంలో జనగామ ఆర్డిఓ ఆధ్వర్యంలో ఎంపీడీఓ ల తో, వివిధ పార్టీ ల ప్రతినిధులు సమక్షంలో మండల పరిషత్ అధ్యక్షుల, ఎంపీటీసీ ల, సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ ల రిజర్వేషన్ల పక్రియ శనివారం జరిగింది.

**మండలాల వారీగా ఎంపీపీ ల రిజర్వేషన్లు**

జనగాం: ఎస్సి (మహిళా),
చిల్పూర్: ఎస్సి (జనరల్),
స్టేషన్ ఘనపూర్: బిసి (జనరల్),
నర్మెట్ట: ఎస్సి (జనరల్),
జాఫర్గడ్: బిసి (మహిళా),
బచ్చన్నపేట: జనరల్ ( మహిళా),
తరిగొప్పుల: ఎస్టీ (మహిళా),
లింగాల ఘనపూర్: ఎస్సి (జనరల్),
రఘునాథపల్లి: బిసి (జనరల్),
పాలకుర్తి: బిసి (మహిళా),
కొడకండ్ల: జనరల్
దేవరుప్పుల: ఎస్టీ (జనరల్),



బతుకమ్మలకు పూజలు చేస్తున్న ఎస్సీ చంద్రశేఖర్



బతుకమ్మలకు పూజలు చేస్తున్న ఎస్ ఈ శ్రీ రామ్మోహన్, చిత్రంలో జిఎం అంజయ్య, సర్కిల్ పిఓ బిందు

## రాజేంద్రనగర్ విద్యుత్ కార్యాలయంలో
# శ్రీ శ్రీ శ్రీ దుర్గా మాత పూజలు

### విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మెహదీపట్నం, సెప్టెంబర్ 27(నమస్తే ఉదయం) ఆటపాటలు, కోలాటాల తో విద్యుత్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు ఎంతో సంతోషంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. శనివారం మెహదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలో గల విద్యుత్ రాజేంద్రనగర్, సైబర్ సిటీ సర్కిల్ కార్యాలయాలలో బతుకమ్మ వేడుకలను మహిళ ఉద్యోగులు ఘనంగా జరుపుకున్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లో సైబర్ సిటీ ఎస్ ఇ చంద్రశేఖర్, రాజేంద్రనగర్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, డివిజనల్ ఇంజనీర్లు ఎం శివశంకర్, రాంబాబు, అకౌంట్ ఆఫీసర్ లు మురలీధర్ గౌడ్, కొండారెడ్డి, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్లు మంజుల, కృష్ణయ్య గౌడ్, పర్సనల్ ఆఫీసర్ బి బిందు, మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళ ఉద్యోగులు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎస్ ఈ లు శ్రీరామ్మోహన్, చంద్రశేఖర్, జిఎం అంజయ్య

నేతాజీ నగర్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి లు



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శంకుస్థాపన

బుద్వేల్, సెప్టెంబరు 27 (నమస్తే ఉదయం): కాలనీల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు ముందుంటానని నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్, నేతాజీ నగర్ బస్తీలలో రూ . 54 లక్షల తో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అండర్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులు, స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పైప్ లైన్ నిర్మాణంతో బద్వేల్ రైల్వే స్టేషన్ తో పాటు పలు కాలనీల ప్రజల ఇబ్బందులు తొలిగిపోతాయని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ అండతో నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీ, డిప్యూటీ జనరల్ మేనేజర్ జోహార్ అలీ, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మార్కండేయ నగర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు





పద్మశాలిపురం లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి నివాళు లు అర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

బుద్వేల్ సెప్టెంబరు 27 (నమస్తే ఉదయం) : పద్మశాలి జాతిలో అరుదైన ధృవతార స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు శనివారం పద్మశాలిపురం బస్తీలో ఘనంగా జరిగాయి. శ్రీ మార్కండేయ పద్మశాలి పొదుపు సం ఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్ ఆధ్వర్యంలో మార్కండేయ భవన్ లో నిర్వహించారు. కార్యక్రమ 0లో పద్మశాలి సంఘం నాయకులు మసున వెంకటేశ్, గడ్డం సత్యనారాయణ, పెగుడ సూర్యకిరణ్, సంకూరి జయప్రకాశ్, ఉస్కెమూరి నిరంజన్ మునగపాటి వెంకటేశ్, మొగిలి క్రిష్ణ తో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

మార్కండేయనగర్ లో..

మార్కండేయనగర్ బస్తీలో శనివారం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమం లో సంఘం నాయకులు విడెమ్ రమేశ్, కోట జగదేశ్, గద్దె క్రిష్ణ, ఎర్వ సత్యనారాయణ, కాశిగారి యాదగిరి, గద్దె యాదగిరి, ఎం.శ్రీనివాస్, యాదగిరి, భాస్కర్, దనుంజయ, కోట శ్యామ్, సురేశ్, వర్కాల చందు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి కృపాకటాక్షములు ప్రజలందరిపై ఉండాలి

### తండ్రి పేరుతో ఆలయానికి వసతి గృహం కట్టించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంబ ఆలయంలో తన తండ్రి కీర్తిశేషులు మాధవరం శివయ్య, నారాయణరావు పేరు మీద కట్టించిన నూతన శ్రీ వసతి గృహాన్ని శనివారం శు భముహూర్తాన కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూకట్ పల్లి నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షములతో ప్రజలు తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరిస్తున్నారని తనవంతుగా ప్రజలకు ఉపయోగపడే విధంగా తండ్రి పేరుమీద ఈ వసతి గృహం కట్టించి దేవస్థానానికి అందించడం జరిగిందని తెలిపారు. ఆ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.



## హైదర్గూడ శ్రీ పోచమ్మ ఆలయంలో నిత్యాన్నదానం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ శ్రీ పోచమ్మ దేవాలయంలో నిత్యాన్నదానం కనుల పండుగగా నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అత్తాపూర్ డివిజన్లోని హైదర్ గూడ పోచమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు నిత్యాన్నదానం జరుగుతుంది. ప్రతిరోజు ఉదయం జరుగుతున్న లలిత సహస్రనామ కుంకుమార్చన లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. శుక్రవారం అమ్మవారికి పుష్పార్చన, ఆదివారం సాయంత్రం వస్తావా మూర్తికి అభిషేకం, అమ్మవారికి పల్లకి సేవ ఉంటుందని దేవాలయ ధర్మకర్త చెట్టి గారి నరేందర్ తెలిపారు. ఈనెల 29న సోమవారం రోజు సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి మంగళహారతి నీరాజనం ఉంటుందని వెల్లడించారు. ప్రతిరోజు జరుగుతున్న అన్నదానంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని వివరించారు.





## ఆరాంఘర్ రూరల్ బస్ స్టాప్‌లో ప్రయాణికులతో రద్దీ

బుద్వేల్, సెప్టెంబరు 27 (నమస్తే ఉదయం) : మహాత్మా గాంధీ బస్ స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్సుల రాకపోకలు ఆగిపోవడంతో ఆరాంఘర్ గ్రామీణ బస్ స్టాఫ్ కు ప్రయాణీకుల రద్దీ పెరిగిం ది. షాద్నగర్, మహబూబ్ నగర్ , గద్వాల, కర్నూల్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు పెద్ద సంఖ్యలో శనివారం మద్యాహ్నం ఆరాంఘర్ గ్రామీణ బస్ స్టాప్ కు చేరుకున్నారు. ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉండటం, బస్సులు తక్కువగా ఉండటంతో ఆరాంఘర్ రూరల్ బస్ స్టాప్ ప్రయాణీకుల రద్దీతో కిక్కిరిసి పోయింది. ఫలితంగా ఆరాంఘర్ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. జూపార్కు నుంచి, మెహిదీపట్నం నుంచి, చాంద్రాయణగుట్ట ప్రాంతాల నుంచి వాహనాలతో మాములుగానే ట్రాఫిక్ జామ్ గా ఉండే ఆరాంఘర్ చౌరస్తాలో శనివారం దసరా పండుగ కు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో రద్దీగా మారడంతో ట్రాఫిక్ జామ్ మరింత ఎక్కువగా కనిపించింది.



## ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించటం హర్షనీయం: బీసీ ఉద్యోగ సంఘం నేత బిక్షపతి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27(నమస్తే ఉదయం) ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం శనివారం తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో నెంబర్ 9 విడుదల చేయడం అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే జనాభా ప్రాతిపదికన విద్య ఉద్యోగాలలో సామాజిక న్యాయం పాటిస్తూ 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 9 ఇవ్వడాన్ని సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ , వాకాటి శ్రీహరి లకు అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్షపతి ఉపాధ్యక్షులు ఎం మురళి ప్రధాన కార్యదర్శి ఎం దశరథ్ , యూనియన్ నాయకులు ఎం కృష్ణ ఎస్ కవిత సంతోష్ గౌడ్ జనార్ధన్ , డాక్టర్ నవీన్ డాక్టర్ ఉపేందర్ డాక్టర్ సతీష్ డాక్టర్ చైతన్య విద్యార్థి సంఘం నాయకులు లోకేష్ , ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక:

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


మల్కాజిగిరి, సెప్టెంబర్ 27(నమస్తే ఉదయం) తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీక అని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ లోని నాగలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బతుకమ్మ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు హేమంత్ పటేల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై, స్థానిక ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులు హేమంత్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, గోపాల్, మల్లేష్ చారి, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సంప్రదాయాలను నిలుపుకోవడంలో బతుకమ్మ పండుగ ప్రత్యేకంగా నిలుస్తోంది. మహిళల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. బతుకమ్మ పండుగ వేళ మహిళలకు చీరల పంపిణీ ద్వారా ఆనందాన్ని పంచుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

## దుర్గామాత అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలి

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం) దుర్గామాత అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లో శివథల్ యువసేన ప్రతినిధి కైత సిరి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి మండపాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ చౌదరి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు బండి రమేష్, శివ చౌదరికి శాలువాతో సత్కరించారు.



## హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా వేమూరి శంకర్ గౌడ్

### శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27 (నమస్తే ఉదయం)జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమారు పూల గుచ్ఛము ఇచ్చి శాలువతొ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు, మండలి దయాకర్, మోకా నాని, కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, నాగేంద్ర, కాకుమాను లక్ష్మణరావు, గడ్డం కిషోర్, నాగరాజు, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733